క్లుప్తంగా

పేదలపై భారం మోపుతున్న కేంద్రం

మిర్యాలగూడ : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పేద, మధ్య తరగతి ప్రజలపై ధరల భారాలు మోపుతూ దేశ సంపదను కార్పొరేట్లకు కట్టబెడుతుందని ఎస్ఎస్‌యూఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రూపావత్ హరిప్రసాద్ అన్నారు. శుక్రవారం దామరచర్ల మండల కేంద్రంలో ఎస్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్, ఎస్సీ సెల్ నాయకుడు విజయ్, డెవిడ్, నాయకులు అనంత లోకేష్, ప్రసాద్, సాయి, నవీన్, దినేష్ పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

మిర్యాలగూడ అర్బన్ : తిరుమలలో ఏప్రిల్ 9, 10 తేదీల్లో నిర్వహించనున్న ప్రపంచ తెలుగు సాహితీ బ్రహ్మోత్సవాల పోస్టర్‌ను స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ జయచంద్రారెడ్డి, డీఎస్పీ రాధ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీశ్రీ కళావేదిక జిల్లా అధ్యక్షుడు దాసరాజు రమణ మాటాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వంగాల సైదాచారి, కార్యదర్శి పోలోజు కోటాచారి, నాయకులు బ్రహ్మచారి, కళాకారిని కె.సరస్వతి పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

మాడుగులపల్లి : మండల కేంద్రానికి చెందిన నిరుపేద గండమళ్ల నాగయ్య అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పిల్లి రామరాజు యాదవ్ నాగయ్య భౌతికకాయంపై పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. దహన సంస్కారాల కోసం రూ. పది వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మద్దెల వెంకన్న, తగుల్ల వెంకన్న, రంజిత్, శ్రవణ్, అనిల్, రాము, వేణు, రమేష్, వీరన్న, సతీష్, సందీప్, చంటి ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

అదనపు కమాండెంట్‌గా బ్రహ్మచారి

నాగార్జునసాగర్ : ప్రత్యేక రక్షణ దళం (ఎస్‌పీఎఫ్)నాగార్జునసాగర్ అదనపు కమాండెంట్‌గా కె.బ్రహ్మచారి శనివారం విధుల్లో చేరారు. ఆయన హైదరాబాద్‌లోని హైకోర్టు భద్రత అసిస్టెంట్ కమెండెంట్‌గా విధులు నిర్వహించారు. అక్కడి నుంచి అదనపు కమాండెంట్‌గా ప్రమోషన్ పొంది నాగార్జునసాగర్‌కు వచ్చారు. వీరు ఇక్కడ నాగార్జునసాగర్ ప్రాజెక్టు, ప్రధాన విద్యుదుత్పాదన కేంద్రం, శ్రీశైలం వద్ద గల ఎడమ విద్యుదుత్పాదన కేంద్రం, మిర్యాలగూడలో యూబీఐ బ్యాంకు వద్ద భద్రతగా ఉన్న ఎస్‌పీఎఫ్ యూనిట్లను పర్యవేక్షించనున్నారు.

విద్యార్థుల శ్రమదానం

మిర్యాలగూడ అర్బన్ : కేఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్పెషల్ క్యాంపులో భాగంగా యాద్గార్‌పల్లి గ్రామంలో ప్రాథమిక ఉన్నత పాఠశాలలో వలంటీర్లు శ్రమదానం చేశారు. రోడ్ల వెంట ఉన్న పిచ్చి మొక్కలను తొలగించడంతో పాటు పాఠశాల ఆవరణలో ఉన్న మొక్కలకు పాదులు తీశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దుండిగాల యాదమ్మ శ్రీనివాస్, ఎంపీటీసీ వెంకటమ్మ, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ప్రైమరీ స్కూల్ ఇన్‌చార్జ్ హెచ్‌ఎం.వెంకటేశ్వర్లు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ నర్సింగ్ కోటయ్య, రమేష్ పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు చీరల పంపిణీ

మిర్యాలగూడ టౌన్ : శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా బీఎల్ఆర్ బ్రదర్స్ సహకారంతో శుక్రవారం 20వ వార్డు రెడ్డికాలనీ కౌన్సిలర్ దేశిడి శేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పేద, మధ్యతరగతి పేదల కోసం బత్తుల లక్ష్మారెడ్డి చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి, కౌన్సిలర్లు నర్సిరెడ్డి, రామకృష్ణ, రాజ ఉన్నారు.

‘వందేభారత్’ మిర్యాలగూడలో ఆపాలి

మిర్యాలగూడ టౌన్ : ఈనెల 8వ తేదీ నుంచి ప్రారంభం కానున్న ‘వందే భారత్’ రైలును మిర్యాలగూడ రైల్వే స్టేషన్‌లో నిలుపుదల చేయాలని కోరుతూ శుక్రవారం మిర్యాలగూడ రైల్వే స్టేషన్ మేనేజర్ తార్నాకకు మిర్యాలగూడ జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో జ్వాల వెంకటేశ్వర్లు, మురళియాదవ్, నాగరాజు, ఖాదర్‌బాబా, సైదులు, రామకృష్ణ, అంజయ్య, వెంకటేశ్వర్లు, నిరంజన్, గోవిందు, వెంకటేష్, కొండల్, బుచ్చయ్య పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

డిండి: రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలయ్యాయి.శుక్రవారం రాత్రి డిండి మండల పరిధిలో చోటు చేసుకున్న ఈ ఘటన వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని ఖానాపూర్ గ్రామానికి చెందిన వెంకటయ్య, శ్రీనువాసులు పని నిమిత్తం బైక్‌పై మండలంలోని చెర్కుపల్లికి వచ్చారు. తిరిగి స్వగ్రామానికి వెళ్తున్న క్రమంలో వారు నడుపుతున్న బైక్ బొల్లనపల్లి గేట్ సమీపంలో అదుపు తప్పి బోల్తాకొట్టడంతో గాయపడ్డారు. వారిని చికిత్స నిమిత్తం దేవరకొండ ఆస్పత్రికి తరలించారు.

శాఖల మధ్య సమన్వయం అవసరం

- మున్సిపల్ బడ్జెట్ సమావేశంలో కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి


మిర్యాలగూడ టౌన్ : పట్టణ ప్రకృతి వనాన్ని పరిశీలించి వివరాలు అడుగుతున్న కలెక్టర్

మిర్యాలగూడ టౌన్ : మున్సిపాలిటీలోని అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో ముందుకు సాగాలని కలెక్టర్ టి. వినయ్‌కృష్ణారెడ్డి సూచించారు. శుక్రవారం స్థానిక సుందరయ్య పార్కులో మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన బడ్జెట్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తన దృష్టికి తీసుకవచ్చిన సమస్యలపై ప్రత్యేక దృష్టిని సారించి సమస్యల పరిష్కారాని కృషి చేస్తానని అన్నారు. మున్సిపాలిటీ పెరుగుతున్న ఖర్చులకు అనుగుణంగా ఆదాయవనరులు కూడా మరింత పెంచుకోవాలన్నారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ 2023–2024 సంవత్సరానికి గాను మున్సిపాలిటీకి చెందిన ఆదాయం 25.56కోట్లు, గ్రాంట్స్ కింద 67.27కోట్లను కలిపి మున్సిపాలిటీ ప్రతిపాదిక బడ్జెట్‌ను 93.23కోట్లు రూపాయలకు కౌన్సిల్ ఆమోదం తెలిసిందన్నారు. అదే విధంగా మున్సిపాలిటీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలతో పాటు మిషన్ భగీరథ, భూగర్భ డ్రైయినేజీ, మురుగుశుద్ధి ప్లాంట్, విద్యుత్, బైపాస్ డ్రైయినేజీ తదితర అంశాలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. కాగా మున్సిపాలిటీలో 58జీఓ కింద చాలా మంది దరఖాస్తులు చేసుకుంటే కేవలం 49మందికి మాత్రమే అప్రూవల్ అయినట్లు తెలిపారు. జీఓ 59 సర్వే నేటి వరకు కూడా మున్సిపాటిలో ప్రారంభించలేదని కలెక్టర్ దృష్టికి చైర్మన్ తీసుకవచ్చారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కుర్ర కోటేశ్వర్‌రావు, కమిషనర్ రవీందర్‌సాగర్, మున్సిపల్ డీఈ సాయిలక్ష్మి, మెప్మా టీఎంసీ పోతేపాక బక్కయ్య, కౌన్సిలర్లు దేశిడి శేఖర్‌రెడ్డి, బండి యాదగిరిరెడ్డి, ముదిరెడ్డి నర్సిరెడ్డి, రామకృష్ణ, తిరునగరు నాగలక్ష్మి, రుణాల్ రెడ్డి, దుర్గాసత్యం, శ్రవంతి శ్రీనివా స్‌రావు, కమిలి, నాగమ్మ, అబ్దుల్ సలీం ఉన్నారు.

కంటి వెలుగు శిబిరం కలెక్టర్ తనిఖీ

పట్టణంలోని శాంతినగర్‌లో గల రాజారైస్‌మిల్లు టీచర్స్ ఆపార్ట్‌మెంటు వద్ద ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని శుక్రవారం మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ ప్రారంభించారు. ఈ కంటి వెలుగు కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ టి. వినయ్‌కృష్ణారెడ్డి స్థానిక మున్సిపల్ చైర్మన్ భార్గవ్‌తో కలిసి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. కంటి పరీక్షలు నిర్వహిస్తున్న తీరు, అద్దాల పంపిణీని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అదే విధంగా పట్టణంలోని శాంతినగర్‌లో గల పట్టణ పకృతి వనంను సందర్శించారు. పట్టణ పకృతి వనం పరిశీలించిన కలెక్టర్ కమిషనర్‌కు పలు సూచనలు చేశారు. పట్టణ పకృతి వనంలో నడకదారి, ఫెన్సింగ్, ఇతర పనులు పూర్తి స్థాయిలో చేపట్టాలన్నారు. వారి వెంట మున్సిపల్ కమిషనర్ రవీందర్‌సాగర్, మున్సిపల్ డీఈ సాయిలక్ష్మి, డిప్యూటీ డీఎంహెచ్ఓ కేసా రవి, డాక్టర్లు లక్ష్మి ప్రసన్న, వైష్టవి, నోడల్ అధికారి శారదకుమార్, వైద్యసిబ్బంది, జాఫర్ అలీతో పాటు భిక్షం, నగేష్, ఉపేందర్, నాగరాజు, వెంకటాచారి పాల్గొన్నారు.

ఎమ్మెల్యేగా భాస్కర్‌రావు హ్యాట్రిక్ విజయం సాధిస్తాడు

- ఎమ్మెల్యే రవీంద్రకుమార్‌నాయక్


అడవిదేవులపల్లి : మాట్లాడుతున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్

అడవిదేవులపల్లి : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలు నియోజకవర్గంలో పూర్తిస్థాయిలో అందుతున్నందున ఈ సారి ఎన్నికల్లో నల్లమోతు భాస్కర్‌రావు ముచ్చటగా మూడోసారి గెలిచి హ్యాట్రిక్ సాధించితీరుతారని దేవరకొండ ఎమ్మెల్యే, నల్లగొండ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్‌నాయక్ అన్నారు. శుక్రవారం అడవిదేవులపల్లి గ్రామ సమీపంలోని కృష్ణా నది తీరంలో గల సత్రశాల(బౌద్ధమ గుళ్లు) వద్ద నిర్వహించిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. నియోజకవర్గంలో ఏనాడు జరగని అభివృద్ధి ఎమ్మెల్యే భాస్కర్‌రావు చేయించారన్నారు. మిర్యాలగూడ ఎమ్మెల్యే భాస్కర్‌రావు మాట్లాడుతూ నియోజకవర్గం అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతాన న్నారు. ఈ సమావేశంలో తెలంగాణ ఆగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, నల్లగొండ డీసీఎంఎస్ వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, ఎంపీపీ ధనావత్ బాలాజీనాయక్, జెడ్పీటీసీ కుర్ర సేవ్యానాయక్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కురాకుల చిన రామయ్య, మాజీ ఎంపీపీ మంగమ్మ, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కొత్త మర్రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాగార్జున, మండల కో ఆప్షన్ సభ్యులు బాబ్జాని, పార్టీ కార్యదర్శి శ్రీను, నాయకులు గురువయ్య, ముత్యాలు, సూర్యానాయక్‌లతో పాటు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కంటి వెలుగు శిబిరం ప్రారంభం

దేవరకొండ : దేవరకొండ మండల పరిధిలోని బద్యానాయక్‌తండాలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే రవీంద్రకుమార్ శుక్రవారం ప్రారంభించి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం పలువురికి ఉచితంగా ప్రభుత్వం అందిస్తున్న కళ్లజోళ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, ఆంగోతు సీత, గమ్లీబాయిబద్యానాయక్, పాత్లావత్ దస్రూ, శ్రీను, లక్పతి, హారి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

తెలంగాణలోనే ఆదర్శ పాలన

- ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్


హాలియా : కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే భగత్

నిడమనూరు : దేశంలోనే ఆదర్శ పాలన తెలంగాణలో అమలవుతుందని ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఆయకట్టు గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకులు వచ్చి కల్లబొల్లి కబుర్లు చెబుతారు కానీ వారికి సరైన బుద్ధి సంక్షేమ పథకాల లబ్ధిదారులే చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ పెద్దులు, ఎంపీపీ జయమ్మ, డీసీసీబీ డైరెక్టర్ అంజయ్య, మార్కెట్ చైర్మన్ చంద్రారెడ్డి, వెంకటేశ్వర్లు, డేవిడ్, సత్యనారాయణ రెడ్డి, రవి, కళావతి, శ్రీలత, సునీత పాల్గొన్నారు.

‘కంటి వెలుగు’తో పేదలకు మేలు

హాలియా : కంటి వెలుగు పేదలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని నాగార్జున సాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. శుక్రవారం హాలియా పట్టణంలోని ఆరోవార్డులో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని స్థానిక కౌన్సిలర్ గౌనీ సుధారాణిరాజారమేష్ యాదవ్‌తో కలిసి ఆయన ప్రారంభించి మాట్లాడారు. అనంతరం కంటి వెలుగు కార్యక్రమంలో పాల్గొన్న రోగులకు వైద్యులు కంటి పరీక్షలు నిర్వహించి వారికి ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేశారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

పట్టణంలోని 3వ వార్డుకు చెందిన సింగిరాల శశికుమార్ అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందాడు. బాధిత నివాసానికి ఎమ్మెల్యే నోముల భగత్ వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుడు శశికుమార్ పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు. అదే విధంగా మండలంలోని రామడుగు గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ పల్లెబోయిన యాదయ్య మాతృమూర్తి పల్లెబోయిన శాంతమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. దీంతో బాధితకుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించి మృతురాలు శాంతమ్మ మృతదేహంపై పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, మున్సిపల్ చైర్‌పర్సన్ గౌరవ సలహాదారు వెంపటి శంకరయ్య, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, హాలియా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జవ్వాజి వెంకటేశ్వర్లు, కమిషనర్ వీరారెడ్డి, వైస్ చైర్మన్ నల్లగొండ సుధాకర్, మాజీ ఎంపీపీ ఏడుకొండల్, సర్పంచ్ వెంకట్రామ్‌రెడ్డి, కౌన్సిలర్ శ్రీనివాస్, మార్కెట్ డైరెక్టర్ సురభి రాంబాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, ఎస్సీ సెల్ పట్టణ ప్రధాన కార్యదర్శి మొగులయ్య,సైదాచారి పాల్గొన్నారు.

అభివృద్ధిలో ‘జానా’కు సాటి ఎవరు?

నిడమనూరు : నియోజకవర్గం అభివృద్ధిలో మాజీ మంత్రి కుందూరు జానారెడ్డికి ఎవ్వరూ సాటి రారని డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం సాయంత్రం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే భగత్ నిన్న మొన్న ఇక్కడికి వచ్చి అభివృద్ధికి మారుపేరు అయిన జానారెడ్డిని విమర్శించడం గుడ్డు వచ్చి పిల్లను ఎక్కిరించినట్లు ఉందన్నారు. నియోజకవర్గంలో 1500కిలోమీటర్ల మేర రోడ్లు కుందూరు జానారెడ్డి హయాంలోనే వేశారన్నారు. నియోజకవర్గంలో ఏ ఒక్క గ్రామంలో పట్టుమని పదిఇళ్లు పేదలకు కట్టించారో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. దళితబంధు ఇచ్చి అందులో కమిషన్లు దండుకున్నారని ఆరోపించారు. ఆయన వెం కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మేరెడ్డి వెంకట్రాహుల్ కాంగ్రెస్ నాయకులు మేరెడ్డి వెంకట్రాహుల్, సతీష్, పురుషోత్తం రెడ్డి ఉన్నారు.


మాట్లాడుతున్న డీసీసీ అధ్యక్షుడు శంకర్ నాయక్

అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం


ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్సీ కోటిరెడ్డి, మహమ్మద్ ఇంతియాజ్

హాలియా : రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి సమ ప్రాధాన్యం ఇస్తుందని ఎమ్మెల్సీ కోటిరెడ్డి, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మహమ్మద్ ఇంతియాజ్ అన్నారు. అనుముల మండల ఎంపీపీ పేర్ల సుమతిపురుషోత్తం ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని మధారిగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో వారు పాల్గొని మాట్లాడారు. త్యాగానికి మానవత్వానికి ప్రతీకగా జరుపుకునే రంజాన్ క్రమశిక్షణలతో కూడిన జీవన విధానాన్ని నేర్పుతుందన్నారు. హిందూ ముస్లింల సోదరభావానికి ప్రతీక ఇఫ్తార్ విందులని ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని అల్లాను వేడుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుమతి, నాయకులు మలిగిరెడ్డి లింగారెడ్డి, రంజిత్ యాదవ్, తిరుమలగిరి (సాగర్) మండల ఎంపీపీ ఆంగోతు భగవాన్‌నాయక్, ముస్లిం మైనార్టీ జిల్లా నాయకులు అబ్దుల్ హలీం, ఆంజాద్‌ఖాన్, షేక్ జలీల్, కరీం, జానీ, మండల అధ్యక్షుడు షేక్ గౌస్, ప్రధాన కార్యదర్శి షేక్ జానీ, జహీర్ తదితరులు ఉన్నారు.

తిరుమలగిరి మండల అభివృద్ధి బాధ్యత నాదే

తిరుమలగిరి(నాగార్జునసాగర్): ఈ ప్రాంత వాసిగా, ఇష్టపడి తెచ్చుకున్న తిరుమలగిరి మండలాన్ని అన్ని రకాలు అభివృద్ధి చేసే బాధ్యత తనదేనని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. శ్రీరామనవమి సందర్భంగా గురువారం రాత్రి మండల కేంద్రంలో నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులకు, నాయకులకు ఏర్పాటు చేసిన ఆత్మీయ పౌర సన్మానంలో ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి పాల్గొని మాట్లాడారు. నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని 79 నూతన గ్రామపంచాయతీలు, రెండు మున్సిపాలిటీలు, నూతన మండల కేంద్రాన్ని జిల్లా మంత్రి జగదీశ్‌రెడ్డి నేతృత్వంలో తానే దగ్గరుండి ఏర్పాటు చేయించినట్లు తెలిపారు. అనంతరం తిరుమలగిరి గ్రామస్తులు ఎమ్మెల్సీ కోటిరెడ్డిని, ప్రజాప్రతినిధులు, నాయకులను పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆంగోతు భగవాన్ నాయక్, జెడ్పీటీసీ సూర్యబాషా నాయక్, హాలియా మున్సిపల్ చైర్మన్ పార్వతమ్మ శంకరయ్య, స్థానిక సర్పంచ్ శాగం శ్రవణ్‌కుమార్ రెడ్డి, ఎంపీటీసీ రాజశేఖర్‌రెడ్డి, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రంజిత్ యాదవ్, వైస్ ఎంపీపీ దిలీప్‌రెడ్డి, నాయకులు రంగారెడ్డి, సుందర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, రామారావు, కృష్ణారెడ్డి, సైదులు, పాల్గొన్నారు.

బార్‌అసోసియేషన్ అధ్యక్షుడిగా ఉమామహేశ్వర్


దేవరకొండ : నియామకపత్రం అందుకుంటున్న అసోసియేషన్ నూతన సభ్యులు

దేవరకొండ : స్థానిక మున్సిఫ్ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా సన్నాయిల ఉమా మహేశ్వర్ ఎన్నికయ్యారు. శుక్రవారం బార్ అసోసియేషన్ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి చెనగాని అశోక్‌గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉపాధ్యక్షుడిగా కర్నాటి సురేష్, సహాయ కార్యదర్శిగా ఎండీ.రియాజొద్దీన్, కోశాధికారిగా ఇడెం రవి, కార్యవర్గ సభ్యులుగా మంటిపల్లి యాదయ్య, మాతంగి సురేష్, శంకర్‌నాయక్‌లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సభ్యులను న్యాయవాదులు పూలమాలలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు ఆంజనేయులు, షౌకత్‌అలీ, ఇంద్రవరప్రసాద్, న్యాయవాదులు రమేశ్, రాములు, జగదీశ్వర్, శ్రీకాంత్ ఉన్నారు.

బార్ అసోసియేషన్ ఎన్నిక ఏకగ్రీవం

మిర్యాలగూడ టౌన్ : ఈనెల 3న జరగనున్న మిర్యాలగూడ బార్ అసోసియేషన్ ఎన్నికల్లో భాగంగా శుక్రవారం నామినేషన్లు ఉప సంహరించుకోవడంతో వీరి ఎన్నిక ఏకగ్రీవం అయింది. బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కె. శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా వాకిటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా ఎంవీ పవన్‌కుమార్, జాయింట్ సెక్రటరీగా ఎం. మల్లేష్, గేమ్స్ కార్యదర్శిగా కొంక వెంకన్న, కోశాధికారిగా కామేశ్వర్‌రెడ్డి, లైబ్రరీ సెక్రటరీగా సీహెచ్‌వీడి ప్రసాద్, మహిళా కార్యదర్శిగా డి. శ్రీదేవి, ఎగ్జిక్యూటీవ్ సభ్యుడిగా డి. రాజశేఖర్, బట్టు వెంకటేశ్వర్లు, కె. రామకృష్ణ, సైదులు ఏకగ్రీవం అయినట్లు ఎన్నికల అధికారి ఏచూరి శ్రీనివాస్, అసిస్టెంట్ ఎన్నికల అధికారులు రడపంగ సతీష్, మంద సైదులు తెలిపారు.


నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి , ప్రధానకార్యదర్శి శ్రీనివాస్

భీమారం- సూర్యాపేట రోడ్డు పనులు చేపట్టాలి


వేములపల్లి : నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

వేములపల్లి : మండలంలోని భీమారం- సూర్యాపేట రోడ్డు పనులను వెంటనే చేపట్టి ప్రయాణికుల ఇక్కట్లను తీర్చాలని మిర్యాలగూడ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బీఎల్ఆర్ అన్నారు. శుక్రవారం హాథ్ సే హాథ్ జోడో కార్యక్రమంలో పాల్గొనడానికి ముందు బీమారం –సూర్యాపేట రహదారిపై నిరసన వ్యక్తం చేసి ఆయన మాట్లాడారు. రోడ్డు విస్తరణ పనులు చేపట్టి ఏళ్లు గడుస్తున్నప్పటికీ పూర్తి చేయకపోవడం వల్ల రోడ్డుపై అనేక ప్రమాదాలు చోటు చేసుకున్నాయన్నారు. ఇప్పటికైనా అధికారులు, అధికార పార్టీ నాయకులు స్పందించి రహదారి విస్తరణ పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని లేనట్లయితే కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేస్తామన్నారదీ్వ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు రావు ఎల్లారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తమ్మడబోయిన అర్జున్, బీరెల్లి సతీష్‌రెడ్డి, బారి పాండు, పేరెల్లి నగేష్, వినయ్, జాన్‌రెడ్డి, మిన్నారెడ్డి, కిరణ్, మోహన్, సైదులు, సాగర్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్.. మాటల ప్రభుత్వం

మాడుగులపల్లి : బీఆర్ఎస్ మాటల ప్రభుత్వమని, మాటలు కోటలు దాటుతున్నా.. చేతలు గడప దాటడం లేదని కాంగ్రెస్ నాయకుడు, మిర్యాలగూడ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడి ఎద్దేవా చేశారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో ఆయన చేపట్టిన ‘హాథ్ సే హాథ్ జోడో’ యాత్ర శుక్రవారం మండలంలోని బొమ్మకల్లు, దేవతలబాయి గూడెం, బోటిమీదిగూడెం, సీత్యాతండా, గణపతివారిగూడెం, తోపుచర్ల గ్రామాల్లో కొనసాగింది. ఈ సందర్భంగా బొమ్మకల్లులో ప్రజలనుద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అర్జున్, డీసీసీ ఉపాధ్యక్షుడు ఎల్లారెడ్డి, కరుణాకర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలి

హాలియా : కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని ‘యూత్ జోడో–బూత్ జోడో’ రాష్ట్ర ఇన్‌చార్జ్ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువ నాయకుడు కుందూరు జైవీర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని పాత ఐటీఐ కాలేజ్ ప్రాంగణంలో జరిగిన ‘యూత్ జోడో –బూత్ జోడో’ కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. అనంతరం నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కుందూరు జైవీర్‌రెడ్డి, శ్రీనివాస్‌ను శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కుందూరు వెంకట్‌రెడ్డి, తిరుమగిరి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కలసాని చంద్రశేఖర్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గౌనీ రాజారమేష్ యాదవ్, నియోజకవర్గ అధ్యక్షుడు పగడాల నాగరాజు, ఉపాధ్యక్షుడు మేరావత్ మునినాయక్, సహాయ కార్యదర్శి అమర్, వివిధ మండలాల అధ్యక్షులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలి

దేవరకొండ : విద్యార్థులు చదువుతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో సైతం పాలు పంచుకోవాలని దేవరకొండ మండలం మైనంపల్లి సర్పంచ్ దీప్లానాయక్, ఎంపీటీసీ కొర్ర గౌతమిరాంసింగ్‌లు అన్నారు. శుక్రవారం దేవరకొండ మండల పరిధిలోని గిరిజన గురుకుల సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థినులు గ్రామ పంచాయతీ పరిధిలోని కొర్రతండా, బ్రిడ్జితండా, మైనంపల్లి, బిచ్యతండాల్లో వీధులను శుభ్రం చేసి చెత్తా, చెదారం తొలగించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా.శ్యామల, ప్రోగ్రాం అధికారి, భావనలక్ష్మి, కళాశాల అధ్యాపకులు సునీతా రాణి, విజయలక్ష్మీ పాల్గొన్నారు.


మైనంపల్లిలో వీధులు శుభ్రం చేస్తున్న ఎన్ఎస్ఎస్ విద్యార్థినులు

ఘనంగా అంకాలమ్మ జాతర


అమ్మవారిని పూజిస్తున్న భక్తులు

పెద్దవూర : గిరిజనులు ఆరాధ్యదైవంగా భావించే మండలంలోని రామన్నగూడెంలో కొలువై ఉన్న కంకాళి భవాని(అంకాలమ్మ), లాల్‌సాథ్, గురునానక్ జాతరను శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ప్రతి ఏటా శ్రీరామనవమి పర్వదినం రోజు సీతారాముల కల్యాణం నిర్వహించిన అర్ధరాత్రి దాటాక కంకాళిభవాని ఉత్సవాన్ని నిర్వహించటం ఆనవాయితీగా వస్తుంది. ఎక్కడా లేని విధంగా కంకాళి భవానికి ప్రతి సంవత్సరం భక్తులు దున్నపోతులను బలి ఇచ్చారు. వచ్చేడాది 40కి పైగా దున్నపోతులు అమ్మవారికి బలి ఇవ్వటానికి భక్తులు తీసుకువచ్చి దేవాలయం ప్రాంగణంలో వదిలి అమ్మవారికి కానుకగా ఇచ్చారు. దున్నపోతుల బలిని ప్రతి యేడాది తెల్లవారుజాము 3 గంటలకు ఆలయ పూజారులు నిర్వహిస్తుంటారు. ఈ కార్యక్రమాన్ని తిలకించటానికి భక్తులు వందలాదిగా తరలివచ్చారు. ఈ జాతరకు జిల్లానుంచే కాక మహబూబ్ నగర్, నాగర్‌కర్నూల్, రంగారెడ్డి, హైదరాబాద్, ఖమ్మం తదితర జిల్లాలు, కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాల నుంచి లారీలు, టూరిస్టు బస్సులు, ఆటోలలో ఒకరోజు ముందే తరలివచ్చి గుడారాలు వేసుకుని దేవాలయ పరిసరాలలో ఉన్నారు. వీరంతా శుక్రవారం వేకువజామున దేవతకు దున్నపోతులను బలియిచ్చే కార్యక్రమాన్ని తిలకించారు.

ఆరోగ్య కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

డిండి : మండల కేంద్రంలోని ప్రభుత్వ పీహెచ్‌సీలో ఏర్పాటు చేసిన మహిళ ఆరోగ్య కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ మాధవరం సునీత సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా రైతు వేదికలో ఏర్పాటు చేసిన చిరుధాన్యాలపై అవగాహన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రేణుకారెడ్డి, మండల వైద్యాధికారి శైలి, సర్పంచ్ సాయమ్మ కాశన్న, ఎంపీటీసీలు ఏటి.రాధిక కృష్ణ, వెంకటయ్య, పాల్గొన్నారు.

పూర్వవిద్యార్థుల సమ్మేళనం


ఆనాటి గురువులతో పూర్వ విద్యార్థులు

గుర్రంపోడు : మండలకేంద్రంలోని రెడ్డి పంక్షన్ హాల్‌లో శుక్రవారం స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల 1996–97 పదోతరగతి బ్యాచ్ విద్యార్థుల పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి ఉపాధ్యాయులైన కె. సత్యనారాయణరెడ్డి, ఏ. విజయలక్ష్మి, వద్దిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, రషీద్‌లను శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంఈఓ గోపిడి భిక్షంరెడ్డి, ఏలూరు అశోక్‌కుమార్‌లు, రవి, రావుల పరమేష్, తిరుమలమ్మ, రవి తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి


హాలియా : విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేస్తున్న ఎస్ఐ


మిర్యాలగూడ అర్బన్: పరీక్ష సామగ్రి అందజేస్తున్న ఎంఈఓ బాలాజీ నాయక్

హాలియా : మండలంలోని చల్మారెడ్డిగూడెం పాఠశాల్లో తొమ్మిదో తరగతి విద్యార్థులు పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్ఐ క్రాంతి కుమార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా పీఆర్‌టీయూ సంఘం మాజీ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరసింహారెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా ఆయన సహకారంతో పదో తరగతి విద్యార్థులకు ఉచితంగా పరీక్ష సామగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం దాసా వెంకన్న, ఉపాధ్యాయులు ఆకురాతి అమృతయ్య, పల్‌రెడ్డి, నిర్మల, మందా సైదులు రావు గౌతమ్, వద్యా సునిత, గారపాటి శ్యామలాదేవి, తీగల మల్లికార్జున్, కోరేపాక చంద్రకళ, విద్యాకమిటీ చైర్మన్ కోరేపాక చెన్నయ్య పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : పదో తరగతి వార్షిక పరీక్షలో ఉత్తమ ఫలితాలు సాధించాలని కొండమల్లేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠవాల హెచ్‌ఎం మంద సత్యనారాయణ ఆకాంక్షించారు. శుక్రవారం పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు నిర్వహించిన వీడ్కోలు సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సీహెచ్.శ్రీనివాసులు, కొర్ర ల్యోనాయక్, ఎం.సూర్య, నల్ల నర్సింహ, జనార్దన్‌రెడ్డి, అక్కిరెడ్డి కళమ్మ, దేవకుమార్, ఈదయ్య, శ్రీనయ్య, ఎబునైజర్, శ్రీపతిరావు, నాగేంద్రమ్మ, సరస్వతి, జగదీశ్, నర్సింహారావు, సౌజన్య, కవిత, రమాదేవి, పాల్గొన్నారు.

పరీక్ష సామగ్రి అందజేత

మండలంలోని చింతకుంట్ల గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల్లో పదో తరగతి విద్యార్థులకు ఉపసర్పంచ్ యేకుల సురేష్‌అనిత దంపతులు శుక్రవారం పరీక్ష ప్యాడ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం శోభారాణి, ఉపాధ్యాయులు శ్రీరాములు, వెంకట్, రామలింగయ్య, శ్రీరామ్ పాల్గొన్నారు.

గుర్రంపోడు : గ్రామీణ వైద్యుల సంఘం ఆద్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రిని పంపిణీ చేస్తున్నట్లు సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా కమిటీ సభ్యురాలు కందాల శివలీల అన్నారు. శుక్రవారం మండలంలోని పిట్టలగూడెం జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులను పంపిణీ చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం భాగం హిమజ, డి. కృష్ణమాచారి, ఎండీ సులేమాన్, శ్రీనివాస్, శేఖర్‌యాదవ్, పాఠశాల టీచర్లు పాల్గొన్నారు.

మిర్యాలగూడ అర్బన్ : విద్యార్థుల ఉన్నత చదువులకు తోడ్పాటునందించాలని ఎంఈఓ బాలాజీ నాయక్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 90మంది పదో తరగతి విద్యార్థులకు యూపీఎస్ స్కూల్ ఉపా ధ్యాయులు లక్ష్మీనర్సయ్య ఆధ్వర్యంలో పరీక్ష సామగ్రిని అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రాధానోపాధ్యాయుడు ఎ.నర్సిరెడ్డి, ఉపాధ్యాయులు కొర్ర కృష్ణకాంత్, మెహర్ నిషాబేగం, పాల్గొన్నారు.